తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
06 మార్చి 2026
పేజీలు : 8

# లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలి

○ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద మోడల్ హౌసింగ్ కాలనీనీ పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల రెండవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ ని, ఇందిరమ్మ ఇండ్లు బ్లాకులు, అంతర్గత రోడ్లు, సభాస్థలిని, పార్కింగ్ పరిశీలించి పెండింగ్ లో ఉన్న అన్ని పనులను వారంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సిద్ధార్థ, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లికార్జున్, తహసిల్దార్ కవిత, కమిషనర్ శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్

### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

**చండూరు,మార్చి 05 (జనంసాక్షి)**
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్, మే, జూన్ నెలల రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఎండల దృష్ట్యా లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో సుమారు కోటి కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా, భారీ నిల్వల సామర్థ్యంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రవాణా ఖర్చులు తగ్గుతున్నప్పటికీ, గోదాముల్లో స్థలభావం, బయోమెట్రిక్ సర్వర్ సమస్యలు డీలర్లకు సవాలుగా మారే అవకాశం ఉంది.

# అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువుటద్దం

### గంద్రవానిగూడెం పంచాయతీ భవనం గోడలు ఉన్నాయి తలుపులు లేవు

**మాడుగుల పల్లి మార్చ్ 5 ( జనంసాక్షి):**
ప్రభుత్వ కార్యాలయాలంటేనే నిర్లక్ష్యానికి నిలయాలా? నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడుగుల పల్లి మండలం గంద్రవానిగూడెం గ్రామ పంచాయతీ భవనమే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి, ప్లాస్టరింగ్ వరకు పనులు పూర్తి చేసి, ఆఖరి మెట్టు వద్ద పనులను గాలికి వదిలేయడంపై గ్రామస్తులు నిప్పులు చెరుగుతున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా భవనం సిద్ధంగా ఉన్నా, తలుపులు, కిటికీలు లేక అది కాస్తా భూత్ బంగ్లా లా మారుతోంది.

**అసంపూర్తి పనుల అట్టహాసం**
దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు కాగితాల్లో చూపిస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. తలుపులు, కిటికీలు ఏవి? ప్లాస్టరింగ్ పూర్తయి నెలలు గడుస్తున్నా, కనీసం తలుపులు, కిటికీలు బిగించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా తలుపులు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఈ భవనం మందుబాబులకు, అసాంఘిక శక్తులకు నిలయంగా మారింది. లోపల వర్షం నీరు చేరుతూ ప్లాస్టరింగ్ కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. కరెంటు లేదు రంగులు లేవు విద్యుదీకరణ పనులు, పెయింటింగ్ పనులను అటకెక్కించారు. కేవలం ఈ చిన్న పనులు పూర్తి చేస్తే భవనం అందుబాటులోకి వస్తుంది.



కానీ, ఆ చిన్న పని చేయడానికి అధికారులకు తీరిక లేకపోవడం గమనార్హం.

**ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా?**
ఓ పక్క అద్దె భవనాల్లో పంచాయతీ పాలన సాగిస్తూ ఇబ్బందులు పడుతుంటే, మరోపక్క సిద్ధంగా ఉన్న భవనాన్ని ప్రారంభించకపోవడం వెనుక మర్మమేమిటి? కాంట్రాక్టర్ల బిల్లుల గొడవా? లేక అధికారుల అలసత్వమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వచ్చే వారం రోజుల్లోగా తలుపులు, కిటికీలు బిగించి, పెయింటింగ్ పనులు ప్రారంభించకపోతే గ్రామస్తులందరం కలిసి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసనకు దిగుతాం. ప్రజాధనాన్ని ఇలా గాలికి వదిలేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు గంద్రవానిగూడెం గ్రామస్తుల హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వ ట్రాక్టర్ల పై ప్రైవేటు వ్యక్తులు

○నిబంధనలను బేకాతర్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది
○పంచాయతీ టాక్టర్ ప్రవేట్ కార్యకలాపాలకు 300 రూపాయలు వసూళ్లు







**అన్నపురెడ్డిపల్లి మార్చి 5 జనంసాక్షి :**
అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామ పంచాయతీ వాహనాలపై కొందరు ప్రైవేటు వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలు నడపటం చర్చనీయాంసంగా మారింది ఎలాంటి అనుమతులు లేకుండా పంచాయతీ కార్యదర్శి ఇష్టానురీతిగా వ్యవహరించడం పలు చర్చనీఅంశంగా మారింది. నిజానికి వాహనాలు నడిపే ముందు ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుభవజ్ఞులై ఉండాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి వీటితోపాటు మద్యం సేవించరాదు అన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ కొందరు అనుకూల వ్యక్తి అన్నట్లుగా వ్యవహరించి ప్రభుత్వ వాహనాన్ని ప్రైవేటు వ్యక్తి చేతికి అందించడంపై పలు విమర్శలకు దారితీస్తున్నాయి. అంతేకాకుండా పంచాయతీకి సంబంధించిన ట్యాంకర్ ను సైతం కొందరు ప్రైవేట్ పార్టీలకు అద్దె రూపంలో పంపించి 300 రూపాయలు వసూలు చేస్తున్నట్టు విశ్వానియా సమాచారం. ప్రభుత్వ అవసరాల నిమిత్తం పంచాయతీ నుంచి నిధులు వినియోగించి వాహనాలు కొనుగోలు చేయటం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ కొత్త పాలకవర్గం కలిసి గ్రామంలో ఏ కార్యక్రమాలు జరిగిన పంచాయతీ ట్యాంకర్ కి 300 ఇవ్వాలని తీర్మానం రాసుకున్నారు అని సమాచారం. ఈ నిర్ణయం వల్ల పంచాయతీలోని నర్సరీలకు నీటిని సరఫరా చేసే అవకాశం లేకుండా పోతుందని అద్దెలకు పంపించే విధంగా ప్రభుత్వం వాహనాలను కొనుగోలు చేయరాదని ఇటువంటి విధానానికి గ్రామస్తులు మరికొందరు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి విధానాలపై చర్యలు

మిగతా 2లో

# చెత్తతో నిండిన ప్లాట్‌కు చెక్

## కౌన్సిలర్ నాకోటి నగేష్ ఆధ్వర్యంలో ప్లాట్ శుభ్రపరిచిన చర్యలు





**భువనగిరి పట్టణం, మార్చి 5 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలోని 33వ వార్డులో చాలాకాలంగా చెత్తాచెదారం, అడవి చెట్లు పేరుకుపోయి పందులు, పాములు, పందికొక్కులు ఆశ్రయం తీసుకున్న ఒక ఖాళీ ప్లాట్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన 33వ వార్డు కౌన్సిలర్ నాకోటి నగేష్ వెంటనే స్పందించి తన ఆధ్వర్యంలో జేసీబీ యంత్రాన్ని ఉపయోగించి ఆ ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రపరిచే చర్యలు చేపట్టించారు.ప్లాట్‌లో పేరుకుపోయిన చెత్త, పొదలు తొలగించడంతో ఆ ప్రాంతం పరిశుభ్రంగా మారి చుట్టుపక్కల నివసించే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కౌన్సిలర్ నాకోటి నగేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.స్థానికులు మాట్లాడుతూ, ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మరియు భద్రత కాపాడబడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన కౌన్సిలర్‌కు వారు అభినందనలు తెలిపారు.



# రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఫలించాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):**
రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఫలించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఎస్ కె.పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు వేడుకకు హాజరయ్యారు.అనంతరం పలు కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసి మాట్లాడారు.ముస్లిం సోదరులందరిపై అల్లా దీవెనలు ఉండాలని అన్నారు.అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఘనత కేసిఆర్ దే అని,ఆయా మతాల ప్రధాన పండుగలకు ప్రేమ విందుల ఏర్పాటు ఆయన ఘనతే అని పేర్కొన్నారు.ఐక్యతతో అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నామని అన్నారు.అదే స్ఫూర్తితో రంజాన్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.స్వయంగా పాషా ఇఫ్తార్ విందు తోఫా పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు.

# తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసిన తనయుడు

## అభిమానాన్ని చాటుకున్న కుమారుడు



**పెన్ పహాడ్ మార్చి 05 (జనంసాక్షి) :** తల్లిదండ్రుల మీద ఆధారపడి వారి పెంపకంలో పెరిగి ఉన్నత చదువులు చదివి విదేశాలతో పాటు స్వదేశాల్లో కూడా మంచి ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులను మరచి వారి బాగోగులను పట్టించుకోనీ తనయులేందరో.. ఈ రోజుల్లో దర్శనమిస్తుండగా వారిపై అభిమానాన్ని పెంచుకొని విగ్రహాలను ఏర్పాటు చేసిన సంఘటన మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిన్నని కనకయ్య వెంకమ్మల చిన్న కుమారుడు పిన్నని మల్లికార్జున్ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖలో జే ఏ ఓ గా విధులు నిర్వహిస్తు(తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం కార్యదర్శి)గా కార్మికులకు కూడా సేవలందిస్తూ, గురువారం తన వ్యవసాయ క్షేత్రంలో తన తల్లిదండ్రులపై అభిమానాన్ని చాటుకొని ఎంతో వేయప్రాయాసులకు చాటుకొని స్థూపాన్ని నిర్మించి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు పేద కుటుంబంతో ఉంటూ రోజువారి కూలీ పనులు. చేసుకుంటూ జీవనం గడిపే వారు అని అన్నారు. ఎ నేను ఉన్నంతకాలం నా తల్లిదండ్రులను దైవంగా భావిస్తానని వెల్లడించారు. అనంతరం తల్లిదండ్రుల విగ్రహాలను ఆవిష్కరించి. తన కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. కీర్తిశేషులు కనకయ్య వెంకమ్మ జ్ఞాపకార్థం. వారి అల్లుడు కీత కనకయ్య కస్తూరిబాయ్ దంపతులు, వచ్చిన బంధు మిత్రులందరికీ మామిడి, నిమ్మ, మొక్కలను పంపిణీ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. సంతాపం తెలిపిన వారిలో కుటుంబ సభ్యులు... మల్లెపల్లి సైదులు సంధ్య, వసంత లక్ష్మి, జయంత్, దినేష్, బంధుమిత్రులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

## ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.వెంకటరమణారెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి):**
విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.వెంకటనారాయణ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని 163 ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు అలవాడుతాయని అన్నారు.వికసిత్ భారత్ మనందరి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.యువతతోనే భారతదేశం అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. 2,047 నాటికి భారతదేశం ప్రపంచ నైపుణ్యాల దేశంగా మారనుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్ ప్రోత్సాహంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు కళాశాలలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.102 విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు విద్యార్థులను వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎంపిక చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు,వైస్ చైర్మన్ కె.రాజేందర్ రెడ్డి, జిల్లా ట్రెజరరీ అధికారి ఎస్.రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి , దూరదర్శన్ జిల్లా స్టాపర్ జె.అశోక్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ఎస్ఆర్, కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎఈసి కోఆర్డినేటర్ కవిత, రజిత, నళిని,మాధవి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 7న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వాహనాల వేలం పాట

**తుంగతుర్తి మార్చ్ 5 (జనంసాక్షి)**



ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 7న తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమంగా మద్యం సరఫరా చేస్తూ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలలో హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ లు, హీరో హోండా సిడి డాన్, టీవీఎస్ రేస్ ఎడిషన్, టీవీఎస్ విక్టర్, హీరో హోండా ఫ్యాషన్, టీవీఎస్ ఎక్సెల్, బజాజ్ సిటి 125, మహేంద్ర మినీ డీసీఎం, టీవీఎస్ స్కూటీ,ల తోపాటు మొత్తం 16 వాహనాలకు సంబంధించి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు, వేలం పాట కు నిర్వహించే వాహనాలు చూపెట్టిన ధరలో బహిరంగ వేలం ద్వారా పాట నిర్వహించ బడును, ఇట్టి వేలం పాటలో అధిక ధర పాడిన వారికి వాహనం ఇవ్వబడుతుందని తెలిపారు, వాహనం వేలంపాటలో పాల్గొనే వారు సంబంధించిన వాహనం యొక్క ధరలో 50% ధర చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు, వేలం పాట దక్కని వ్యక్తికి అతడు చెల్లించిన డబ్బు వేలంపాట పూర్తయిన తర్వాత చెల్లించబడుతుందని తెలిపారు, కావున వేలం పాటలో పాల్గొని ఆసక్తి గలవారు కార్యాలయానికి వచ్చి వాహనాలను చూసుకోవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ ట్రాక్టర్ల పై ప్రైవేటు వ్యక్తులు

చేపట్టాలని పెంట్లం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

**మండల ఎంపీఓ వివరణ**

ఇట్టి విషయంపై ఎంపీవో చరవాణి ద్వారా వివరణ కోరగా ప్రభుత్వ వాహనాలను ప్రైవేటు వ్యక్తులకు అందించరాదని ఇటువంటి విధానం పూర్తిగా నిషేధం అని డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తులకు మాత్రమే వాహనాలు నడిపే హక్కు కలిగి ఉందని అలాగే పంచాయతీలోని వాటర్ ట్యాంకును ప్రైవేటు పార్టీలకు అందించరాదని దీనిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.

### రామాపురం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ సందీప్ కుమార్ రెడ్డి




**నేరేడుచర్ల( జనంసాక్షి ):**
మున్సిపాలిటీ పరిధిలోని.రామాపురం 01, 02 అంగన్వాడీ కేంద్రాలలో గురువారం ఏఎల్ఎంసీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేరేడుచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. మంచి ఆహారం తీసుకోవడం వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పుట్టిన పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని తల్లులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రమే మంచి పోషక విలువలతో కూడిన బాలామృతం అందిస్తున్నారని, అలాగే బరువు తక్కువగా ఉన్న పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పోషకాహారం అందిస్తోందని తెలిపారు. బాలింతలు ప్రతిరోజూ ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి,అంగన్వాడీ టీచర్లు ప్రీతి, అన్నమ్మ,మాజీ సర్పంచ్ చింతమల్ల కోటేశ్వరమ్మ, అయిలె శ్రీను, కొండ రాము గౌడ్, బొల్లెద్దు నాగరాజు, గ్రామస్థులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయాలకు ప్రతిబింబం హోలీ

## దంజీలాల్ తండా సర్పంచ్ రమావత్ రాము నాయక్

**కొండమల్లేపల్లి, మార్చి 5 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని దంజీలాల్ తండా గ్రామంలో గురువారం హోలీ వేడుకలను గిరిజనులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. సాంప్రదాయ ఆచారాలు, గిరిజన నృత్యాల మధ్య తండావాసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు. రిటైర్డ్ సిఐ రామావత్ దంజిలాల్, సర్పంచ్ రామావత్ రాము నాయక్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులు హోలీ పండుగను ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. గిరిజన గీతాలు, నృత్యాలతో దంజీలాల్ తండా అంతా పండుగ కోలాహలంతో మార్మోగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ రాము నాయక్ మాట్లాడుతూ హోలీ గిరిజనులకు ప్రత్యేకమైన పండుగ అని ఎక్కడున్నా సరే హోలీ రోజు ఊర్లకు వచ్చి హోలీ వేడుకలు ఘనంగా జరుపుకుంటారన్నారు. హోలీ పండుగ గిరిజనుల సాంప్రదాయాలకు నిలువుటద్దం అని అయిదు ఏళ్లకు ఒకసారి సాంప్రదాయకంగా జరుపుకునే హోలీ వేడుకల సందర్భంగా దంజీలాల్ తండాలో మహిళలు, యువకులు, చిన్నారులు, నాయకులు రంగులు చల్లుకుంటూ డిజే, బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామావత్ భీమ్ సింగ్, ఉపసర్పంచ్ దశరథ, రామావత్ కృష్ణ, పాండు, గుండు, శ్రీను, వద్య రమేష్, ఆర్. సుమన్, ఆర్. బాల్ సింగ్, కుమార్, కృష్ణ, లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో మహిళా పోరాట దినోత్సవ వేడుకలు

## "సయ్యదాచీ" పుస్తకావిష్కరణ






**భువనగిరి పట్టణం, మార్చి 5 (జనంసాక్షి) :** భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో మార్చి 9, 2026న నిర్వహించనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సభను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా "సయ్యదాచీ" పుస్తకావిష్కరణ కార్యక్రమం కూడా జరగనుంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నిర్వాహకులు ముందస్తు కార్యక్రమాలను చేపట్టారు.ఈ క్రమంలో గురువారం భువనగిరిలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి వి. మాధవి లత ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే మహిళా బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.మార్చి 9న జరగనున్న ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థినులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో కందాడి బాల్ రెడ్డి, జిట్టా భాస్కర్ రెడ్డి, శ్రీనివాసాచార్యులు, జిట్టా బాల్ రెడ్డి, షేక్ హమీద్ పాషా, బాల్ నర్సయ్య, బద్దం శోభారాణి, భాస్కర్ నాయక్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. వెంకటయ్య గౌడ్, బట్టు రాంచంద్రయ్య, జంపాల అంజయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అడ్వకేట్లు కూడా హాజరయ్యారు.



# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

**○ ఫోటో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా గంగపురం సాయి గౌడ్..**

**○ప్రధాన కార్యదర్శి గా మందుగుల సాయికిరణ్..**

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 5 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో ఒవీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఓరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,వంగరి సాయి,బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై భువనగిరి మున్సిపాలిటీలో సమీక్ష



**భువనగిరి పట్టణం, మార్చి 5 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎంఏయూడీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై భువనగిరి మున్సిపాలిటీలో సమీక్ష సమావేశం జరిగింది. మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం, వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడ పిల్లలకు చందుసాధ్ ఆత్మీయ కానుక

**○గౌరీకుంట తండా సర్పంచ్ రామావత్ దీప్లాల్**



**కొండమల్లేపల్లి, మార్చి 5 (జనంసాక్షి):** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్లలు పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం ఆత్మీయ కానుక అని గౌరికుంట తండ సర్పంచ్ రామావత్ దీప్లాల్ అన్నారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిసెంబర్ 17 2025 నుండి గౌరీకుంట తండాలో ఆడపిల్లలు జన్మించినా, ఆడపిల్లలు పెళ్లిళ్లు చేసుకున్నా చందుసాధ్ పేరు మీద రూ. 5116 కానుగ ఇవ్వడం జరుగుతుందని గతంలో సర్పంచ్ రామావత్ దీప్లాల్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గురువారం గౌరీకుంట తండాకు చెందిన రామావత్ బద్దు బుజ్జి కుమార్తె శైలజ వివాహం జనప్రియ గార్డెన్ లో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయుల సమక్షంలో జరిగింది. శైలజ వివాహానికి సర్పంచ్ రామావత్ దీప్లాల్ కుటుంబ సమేతంగా హాజరై చందుసాధ్ కానుక రూ. 5116 శైలజకు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామావత్ దీప్లాల్ మాట్లాడుతూ అమ్మాయిల కుటుంబాలకు చిన్న కానుకగా గౌరవంగా ఉంటుందని భావించి చందుసాధ్ పేరు మీద ఆడ పిల్లలకు కానుక ఇవ్వడం జరుగుతుందన్నారు. మన తండాలో ఎవరికైనా ఆడపిల్లలు పుటితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించాలన్నారు. ఆడ పిల్లలకు జన్మనిస్తే స్వర్గ ప్రాప్తి లభిస్తుందని ఇంట్లో ఆడపిల్లలు ఉంటే లక్ష్మీ కళ ఉంటుందన్నారు. ఆడపిల్లలు లేని ఇల్లు నిశ్శబ్దంగా ఉంటుందని ఆడపిల్లలు ఉంటేనే సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయన్నారు. గౌరీకుంట తండా ప్రజలు ఆడపిల్లల పేరు మీద చందుసాధ్ కానుకను వినియోగించుకోవాలన్నారు. వారివెంట తండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాల సురేష్ మృతి పట్ల సంతాపం తెలుపుతున్న టీఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒట్టే జానయ్య యాదవ్**

**పెన్ పహాడ్, మార్చి 05 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన చిట్యాల సురేష్ మృతి పట్ల టీఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒట్టే జానయ్య యాదవ్ గురువారం సంతాపం తెలిపారు. మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి పగాడ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ లేని లోటు కుటుంబానికి తీరని లోటని సురేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఆయన వెంట టీఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య,టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు,పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల అంజయ్య,ఆత్మకూరు (ఎ) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు,మధు,మామిడి శోభన్ బాబు గౌడ్, యగ్గడి వెంకటేశ్వర్లు, యగ్గడి మధు, ఒట్టె లింగరాజు, మామిడి ఉదయ్, ఐతబోయిన రాంబాబు, మామిడి అంజయ్య, మామిడి జానకిరాములు, తదితరులు ఉన్నారు...

## యూరియా యాప్ తో రైతులకు ఇబ్బందులు




**సూర్యాపేట (జనంసాక్షి):** యూరియా యాప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. రైతుబంధు డబ్బులు కూడా వెంటనే రైతుల అకౌంట్ లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన సీపీఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.యాసంగి సాగుకు రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.యూరియా కోసం రైతులు యూరియా యాప్ తో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.యూరియా సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు సకాలంలో యూరియా అందించాలని కోరారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, వెంటనే సన్న వడ్ల బోనస్ రైతు ఖాతాలో జమ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దేశగాని హేమలత, రెడ్డిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులు తరలిస్తున్న ట్రాలీ ఆటో ను పట్టుకున్న పోలీసులు

**బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అక్రమంగా పశువులు తరలిస్తున్న ట్రాలీ ఆటోను బూర్గంపహాడ్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రాలోని నెల్లిపాక, వెంకటాపురం తదితర ప్రాంతాల నుంచి ట్రాలీ ఆటోలో కొత్తగూడెం పశువులు తరలిస్తుండగా మోరంపల్లి బంజర్ సంత సమీపంలో ఎస్సై సిబ్బందితో దాడిచేసి వాహనాన్ని పట్టుకున్నారు. ట్రాలీ ఆటోలో రెండు ఆవులు, ఒక ఎద్దు, మూడు దూడలు ఉన్నట్లు గుర్తించి వాహనాన్ని స్టేషన్ కు తరలించి పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

**- రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకుని స్టేషన్ కు తరలించారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బుడ్డగూడెం గ్రామంలో గోదావరి నది, కిన్నెరసాని వాగుల నుంచి ట్రాక్టర్లలో ఇసుకను లోడ్ చేసుకుని రవాణా చేస్తుండగా అందిన సమాచారం మేరకు ఆయా గ్రామాల్లో ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూశాఖకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

**- బైకు దొంగ అరెస్టు..**

ద్విచక్రవాహనాన్ని దొంగిలించిన వ్యక్తిని బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకుని గురువారం రిమాండ్ కు తరలించారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామంలో అల్లు శ్రావణ్ తన బంధువుల ఇంటి వద్ద ఫిబ్రవరి 26న రాత్రి ద్విచక్రవాహనం(హోండా షైన్) నిలిపి ఉంచాడు. ఆ ద్విచక్రవాహనం చోరీకి గురికావడంతో స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. గురువారం మోరంపల్లి బంజర్ శివారులో పోలీసులు వాహనతనిఖీలు చేస్తుండగా అటుగా ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తిపై అనుమానం రావడంతో విచారించగా అశ్వారావుపేట మండలానికి చెందిన సున్నం నాగేంద్రబాబు గా చెప్పడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. నాగేంద్రబాబు పై పలు దొంగతనం కేసులు కూడా ఉన్నట్లు తెలిపారు.

# వైభవంగా తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి రథోత్సవం

## భక్తిప్రపత్తులతో శివనామస్మరణ



**చండూరు, మార్చి 05 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ సమీపాన గుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో అత్యంత కీలకమైన విమాన రథోత్సవ వేడుకను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఘనంగా ప్రత్యేక పూజలు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించారు.స్వామివారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం, వివిధ ఫలరసాలతో అభిషేకం చేశారు.నూతన వస్త్రాలతో, విశేష పుష్పాలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.భక్తుల జయజయధ్వానాల మధ్య మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అలంకరించిన విమాన రథంపై స్వామివారిని ఆశీనులను చేసి గ్రామంలో ఊరేగించారు. భక్తులు ఓం నమఃశివాయ అంటూ.. శివనామ స్మరణతో రథాన్ని లాగారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా భక్తులు పోటీపడి రథోత్సవంలో పాల్గొనడం విశేషం. చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో తుమ్మలపల్లి గుట్ట ప్రాంతం జనసంద్రమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ వంశపారంపర్య అర్చకులు కారువంగా నరసింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మతో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు, చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మెన్ బూతరాజు దశరథ, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.



**నూతన వధూవరులను ఆశీర్వదించిన కిరణ్ రెడ్డి**

**వలిగొండ మార్చి 5 (జనంసాక్షి)**
మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గుండెపురి జ్యోతి నరసింహ కుమారుడు డైమండ్ యూత్ ఉప అధ్యక్షులు గుండెపురి సంతోష్ కుమార్ మౌనిక , మొగిలిపాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ అంజమ్మ రాములు కుమారుడు సాగర జ్యోత్స్న వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 5(జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారి మేలుకొలుపు, నిత్యఆరాధన, ప్రతహోమం, ప్రత బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పట్టణ కేంద్రంలోని పలు వీధులలో కోలాటాల నడుమ భజనలతో స్వామివారి రథాన్ని ఊరేగింపు చేశారు. లక్ష్మీనారాయణ స్వామి నామస్మరణతో భక్తులు రథం వెంటనడిచారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్, తడక గౌరీ శంకర్, ధర్మకర్తలు మోటె మహేష్, కుసుమ వెంకటేశం, చేరాల సుధీర్ కుమార్, గోశిక శివకుమార్, వేశాల మురళి, జినుకల కుమార్, కూరపాటి బాబు, మూషం శ్రీను, సకినాల నాగయ్య, చెరుకు శ్రీకాంత్ గౌడ్, గుణిగంటి సుభాష్ గౌడ్, బోడ సత్య నారాయణ, పెద్దల ముత్యాలు, చేరాల శ్రీకాంత్, సైదుగాని రాములు, కోట మహేందర్ రెడ్డి, బత్తుల బాలాజీ, చేరాల మహేందర్, పొనమోని కావ్య, శెట్టి మణికుమార్, వంగూరి బాలకృష్ణ, జినుకల శ్రీకాంత్, పాపని ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన సమావేశం

**హాలియా, మార్చి 5 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం హాలియా పురపాలక కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.పట్టణ అభివృద్ధికి సంబంధించిన రోజువారీ కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. అలాగే ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి, అవి త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో పురపాలక కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్య క్షుడు గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.ఇక మార్చి 6న ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం కానుందని సమావేశంలో తెలియజేశారు.



# గిరిజన సాంప్రదాయాలకు ప్రతిబింబం హోలీ

## దంజీలాల్ తండా సర్పంచ్ రమావత్ రాము నాయక్

**కొండమల్లేపల్లి, మార్చి 5 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని దంజీలాల్ తండా గ్రామంలో గురువారం హోలీ వేడుకలను గిరిజనులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. సాంప్రదాయ ఆచారాలు, గిరిజన నృత్యాల మధ్య తండావాసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు. రిటైర్డ్ సిఐ రామావత్ దంజీలాల్, సర్పంచ్ రమావత్ రాము నాయక్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులు హోలీ పండుగను ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. గిరిజన గీతాలు, నృత్యాలతో దంజీలాల్ తండా అంతా పండుగ కోలాహలంతో మార్మోగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ రాము నాయక్ మాట్లాడుతూ హోలీ గిరిజనులకు ప్రత్యేకమైన పండుగ అని ఎక్కడున్నా నరే హోలీ రోజు ఊర్లకు వచ్చి హోలీ వేడుకలు ఘనంగా జరుపుకుంటారన్నారు. హోలీ పండుగ గిరిజనుల సాంప్రదాయాలకు నిలువుటద్దం అని అయిదు ఏళ్లకు ఒకసారి సాంప్రదాయకంగా జరుపుకునే హోలీ వేడుకల సందర్భంగా దంజీలాల్ తండాలో మహిళలు, యువకులు, చిన్నారులు, నాయకులు రంగులు చల్లుకుంటూ డిజే, బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ, రామావత్ కృష్ణ, పాండు, గుండు, శ్రీను, వడ్త్య రమేష్, ఆర్. సుమన్, ఆర్. బాల్ సింగ్, కుమార్, కృష్ణ, లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించాలి

**-14- 15వ వార్డులలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆవార్డు కౌన్సిలర్లు -కౌన్సిలర్లు నల్లగొండ సుజాతశ్రీనాథ్ - దగ్గుపాటి కవితబాబురావు**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించాలని మున్సిపల్ పరిధిలోని 14- 15వ వార్డులలో కౌన్సిలర్లు దగ్గుపాటి కవితబాబురావు, నల్లగొండ సుజాతశ్రీనాథ్ లు అన్నారు. గురువారం ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ 7 లో అంగన్వాడీ టీచర్ ఇట్టిమల్ల రేణుక 14 -15 వార్డుల కౌన్సిలర్లకు చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగాకౌన్సిలర్ లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు, గర్భిణీలకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా చూసుకోవాలని నాణ్య మైన ఆహారం పెట్టాలని, పాల ప్యాకెట్ల విషయంలో జాగ్రత్త వహించాలని వారు అన్నారు. రేణుక టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం శాశ్వత కేంద్రం ఏర్పాటు చేయా లని వారు స్థానిక కౌన్సిలర్ ల దృష్టికి తీసుకు వెళ్లగానే, వారు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్టోర్ రూమ్ లో చిన్న పిల్లలకు, గర్భిణీలకు ఇచ్చే గుడ్లను, బాలామృతం ప్యాకెట్స్ ను వారు పరిశీలించి బాలింతలకు, గర్భిణీలకు అందించారు. అనం తరం పిల్లలకు కౌన్సిలర్లు అక్షర అభ్యాసం చేయించారు. ఈ కార్య క్రమంలో దగ్గుపాటి బాబురావు, కోలపూడి శ్రీనాథ్, జడ సత్యనారా యణ, సురేఖ, మార్థమ్మా, విజయ్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో జీనియస్ విద్యార్థుల సత్తా

## 43 మందికి బంగారు పతకాలు



**భువనగిరి పట్టణం, మార్చి 5 (జనంసాక్షి)**
పట్టణంలోని జీనియస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటుకున్నారు. గత సంవత్సరం 2025 నవంబర్ 12న నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో పాఠశాల నుంచి 323 మంది విద్యార్థులు పాల్గొనగా, ఇటీవల ప్రకటించిన ఫలితాలలో 43 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ సంద ర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి. సూర్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ తోట శ్రీధర్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ బి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా తమలో ఉన్న ప్రతిభను మెరుగుపరుచుకోవడంతో పాటు ప్రపంచ స్థాయిలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. నిరంతరం పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. స్వర్ణలత, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పగిడిద్దరాజు-సమ్మక్కల నాగవెల్లి జాతర పోటెత్తిన భక్తజనం





**గుండాల, మార్చి 5 (జనంసాక్షి);** డోలీ చప్పుళ్ల నడమ..నృత్యాలతో.. పూనకాలతో... వన దేవత సమ్మక్క తల్లి గద్దెపైకి రావడంతో జాతర పరిపూర్ణత సంతరించుకుంది.. ముందు రోజు పగిడిద్దరాజు గద్దెలపైకీ రావడంతో మొక్కుల చెల్లింపులు జోరందుకున్నాయి..వడ్డెలు, పూజారులు వనాన్ని గద్దెపై ప్రతిష్టించడంతో నిండుజాతర ప్రారంభమైంది. గిరిజనుల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క భర్త, యాపలగడ్డ గ్రామానికి చెందిన అరెం వంశీయుడు పగిడిద్దరాజు జాతర గురువారం అంగరంగవైభవంగా ప్రారంభమైంది. వనం గద్దెనెక్కడంతో నిండు జాతర మొదలైంది. అరెం వంశీయులు పూజలతో వన దేవతలను స్వాగతించారు. గుట్టనుంచి వనం తీసుకవస్తూ మార్గం మధ్యలో పగిడిద్దరాజు-సమ్మక్క దేవతలను ఎదురిళ్లు కార్యక్రమం నిర్వహించారు. గిరిజన సాంప్రసాయ పద్ధతిలో ఇలవేల్పును గద్దెల చుట్టూ ప్రదిక్షిణలు చేసి గద్దెలపై ప్రతిష్టించారు. పూజారులు, వడ్డెలు, తలపతులు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు గంటలకు జోగు నిర్వహించి, రాత్రి 8గంటలకు దేవతలకు గంగాస్థానం చేయించి గుడి నింపారు. వనదేవతలను గద్దెల వద్దకు చేర్చే క్రమంలో వందల సంఖ్యలో భక్తులు కిక్కిరిసి పోయారు. దేవతలను తీసుకువచ్చే క్రమంలో మంటలపై నుంచి పూజారులు. భక్తులు నడిసి వచ్చారు. దారి పొడవునా డోలి వాయిద్యాలు. ఆదివాసీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పగిడిద్దరాజు జాతరకు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బుధవారం నుంచే జాతరలో ఉన్న భక్తులతో,గురువారం వచ్చిన భక్తులతో ఆలయ ఆప్రాంగణం కలకలలాడింది. దేవతలను దర్శించుకున్న భక్తులు, బెల్లం, కొబ్బరికాయలను సమర్పించుకున్నారు. కోళ్లు, మేకలను బలిచ్చారు. ఈ మూడు రోజుల పాటు సాగే జాతరకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గుండాల సీఐ తిరుపతి, ఎస్సై సైదా రహూఫ్ ఆద్వర్యంలో సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మేడారం ట్రస్టు చైర్మన్ ఇర్ప సుకన్య, మాజీ చైర్మన్ అరెం లచ్చు పటేల్ పగిడిద్దరాజు -సమ్మక్క దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు అరెం అప్పయ్య, లక్ష్మినర్సు, పెద్ద కాంతారావు, చిన్న కాంతారావు, నాగేశ్వరావు, బిక్షం, లక్ష్మినారాయణ, సత్యం, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బాధలో ఉన్న బాల్య మిత్రుడికి భరోసా

**కనగల్లు, మార్చి 5 (జనం సాక్షి)** ప్రేమించే గుణం కంటే సహాయం చేసే చేతులు గొప్పవని సామెత ను ఆచరణలో చేసి చూపారు. చిన్ననాటి బాల్య మిత్రుడు, తేల కంటి గూడెం గ్రామవాసి నామ బిక్షం ప్రమాదవశాత్తు కాలు దారి నీటి ట్యాంకు లో పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి వెన్ను పూస బొక్క విరిగి చికిత్స పొందుతూ ఇంటికే పరిమితమైనాడు. బిక్షానికి ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు 25 వేల రూపాయల ను సమకూర్చి గురువారం అందజేసి బిక్షం కుటుంబానికిఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయల కృష్ణ, పెద్దగోని రమేష్, బైరగోన అశోక్, నర్సింగ్ సుధాకర్ లు ఉన్నారు



## గుర్తుతెలియని యువకుడి మృతదేహానికి అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని అగ్రహారం బ్రిడ్జి కింద సుమారు 25 సంవత్సరాల గురు _తెలియని యువకుడు రైలు కిందపడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి కుడి చేతిపై హిందీలో "సంజయ్", ఇంగ్లీషులో "ఏుఇఇ" అని పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు ఎవరూ ముందుకు రాకపోవడంతో అతడిని గుర్తుతెలియని అనాధ శవంగా భావించారు. అనంతరం ఖమ్మం జిఆర్పి పోలీసులు లిఖితపూర్వకంగా అనుమతి ఇవ్వడంతో స్పందించిన అన్నం ఫౌండేషన్ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీ వద్దకు చేరుకున్నారు. పోలీసులు మరియు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అన్నం ఫౌండేషన్ సభ్యులు మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు, పూలదండలతో గౌరవంగా నివాళులర్పించారు. అనంతరం బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# హమాలీల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

❑కాంగ్రెస్ మేనిఫెస్టో హామిని అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్

❑సాయి బాలాజీ గోదాం హమాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**మాడుగుల పల్లి మార్చి 5 (జనంసాక్షి):** రాష్ట్రంలోని హమాలీ కార్మికుల రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు వెంటనే హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెంలోని సాయి బాలాజీ వేర్ హౌసింగ్ గోదాంలో నిర్వహించిన హమాలీ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, సమాజ ఆర్థికాభివృద్ధిలో హమాలీలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ వారి సామాజిక భద్రతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. 30, 40 ఏళ్లుగా బరువులు మోస్తూ శ్రమిస్తున్న కార్మికులకు వృద్ధాప్యంలో ఎటువంటి భరోసా లేకపోవడం అన్యాయ మన్నారు. కార్మిక నేతల ప్రధాన డిమాండ్లు చట్టబద్ధమైన హక్కులు హమాలీ కార్మికులందరికీ పీఎఫ్ , ఈఎస్ఐ , బోనస్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి పెన్షన్ 55 ఏళ్లు నిండిన ప్రతి హమాలీకి నెలకు రూ. 9,000/- కనీస పెన్షన్ అందించాలి ఐకెపి హమాలీలు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న వారికి రైతుల నుంచి కాకుండా, ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించాలి. ప్రమాద పరిహారం లోడింగ్, అన్ లోడింగ్ సమయంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయినా, గాయపడినా ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి. కొత్తగూడెం సాయి బాలాజీ గోదాం నూతన కమిటీ ఎన్నిక అనంతరం గోదాం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కలగోని బాలయ్య,ప్రధాన కార్యదర్శి రొండీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండ సైదులు, వజ్జ నాగరాజు కోశాధికారి మార్త జానయ్య సహాయ కార్యదర్శిలు దొడ్డోని నరేష్, లింగంపల్లి సైదులు ప్రచార కార్యదర్శి మార్తి చిరంజీవి ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, బాలయ్య, వెంకన్న, నాగరాజు, సైదులు తదితర కార్మికులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతన బకాయిలు వెంటనే చెల్లించండి

**కల్లూరు మార్చి 05(జనంసాక్షి)** మున్సిపాలిటీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు ,మెప్మా రిసోర్స్ పర్సన్ లకు 9 నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏఐటి యు సి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటీ చైర్మన్ , కమిషనర్ లకు గురువారం వినతి పత్రం అందజేశారు. గత 9 నెలల నుంచి వేతనాలు అందక కుటుంబ భారం మోయలేక అప్పులు పాలు అవుతున్నామని రోజువారి జీవనం గడవక అష్ట కష్టాలు పడుతున్నామని కమిషనర్ రామదుర్గారెడ్డి, చైర్మన్ మోహన్ నాయక్ లకు మొరపెట్టుకుంటూ మున్సిపాలిటీ కార్మికులు రిసోర్స్ పర్సన్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడివిడిగా వినతి పత్రాలు అందజేశారు. ఈనెల 19వ తేదీ కల్లా వేతనాలు అందించనిచో నిరవధిక సమ్మెకు వెళతామని అధికారులకు తెలియపరిచారు .ఈ విషయమై చైర్ పర్సన్ మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా, లక్కినేని ప్రవీణ్ , మెప్మా రిసోర్స్ పర్సన్ లు జొన్నలగడ్డ కుమారి, పద్మ, శివ నాగలక్ష్మి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

**మునగాల ( జనంసాక్షి )** మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గురువారం రెండోరోజు,బొడ్రాయి(నాభిశిల) పునః ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ, బుచ్చి పాపయ్య పాలకవర్గం ఆధ్వర్యంలో రెండు రోజులుగా 15 మంది వేదపండితులతో పూజలు నిర్వహిస్తున్నారు.లింగాల గ్రామ పురోహితులు వెంకట రమణ శర్మ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఉదయం 10:51,ని లకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బొడ్రాయి పునఃప్రతిష్ఠ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.అనంతరం పూర్ణాహుతి హోమం, మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

## పోచంపల్లికి అదనంగా రెండు బస్సులు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 5(జనంసాక్షి):** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషితో భూదాన్ పోచంపల్లి మండలానికి అదనంగా రెండు బస్సులు మంజూరయ్యాయి. కొత్తగా మంజూరైన బస్సులను మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్ టీ.సమంతలు కలిసి పట్టణ కేంద్రంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండల ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఏ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఎం వి ఎన్ రావు, బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు రావుల జంగయ్య కొండమడుగు ఎల్ల స్వామి, సురేపల్లి రాధిక రమేష్, జినుకల లావణ్య యాదగిరి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత పై

# అవగాహన కార్యక్రమం



బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలోని పినపాక పట్టినగర్, ఉప్పుసాక గ్రామాలలో గురువారం సిఎస్ఐఆర్ – ఐఐసిటీ ఈఐఎసిపి ఆర్ పి బృందం పర్యావరణ సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఐఆర్ – ఐఐసిటీ పీహెచ్‌డీ విద్యార్థి సంపత్ వాతావరణ మార్పు, ప్రజారోగ్యంపై దాని ప్రభావం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని రైతులను ప్రోత్సహించారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు రైతులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్, యువ నాయకుడు బానోత్ వెంకట్, సిఎస్ఐఆర్ – ఐఐసిటీ పీహెచ్‌డీ విద్యార్థులు దీప్తి, సంపత్, శ్రీలేఖ, ప్రవీణ్, గ్రామస్తులు దరావత్ శ్రీను, దోమల వీరబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల్లో విద్యార్థులు వత్తిడికి గురికావద్దు

❑ జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి

బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– త్వరలో జరగనున్న పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు వత్తిడికి గురికావద్దని జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదిలో పదవతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదవతరగతి పరీక్షలు విద్యార్థి తలరాతను మార్చుతాయని, విద్యార్థులు ఇప్పటివరకు చదివిన పాఠ్యాంశాలు మననం చేసుకుని పరీక్షల సమయంలో వత్తిడికి గురికాకుండా ఎంతో ప్రశాంతతతో వ్యవహరించాలని, పరీక్షలు రాసేటప్పుడు భయం లేకుండా మానసిక వత్తిడి పడకుండా చూసుకోవాలన్నారు. పది పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి గ్రామానికి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షిస్తూ పది విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



వలిగొండ,మార్చ్ 5 (జనంసాక్షి) : మండలంలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన దంతూరి సత్యలక్ష్మి కి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు గురువారం ముగ్గు పోసి ,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అపర్ణ మాట్లాడుతూ... లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకొని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు గోపి, వార్డ్ మెంబర్ దంతూరి జ్యోతి పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటం గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్, పాలోజు రాజయ్య, గోదా అచ్చయ్య, దంతూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

మణుగూరు, మార్చి 05 (జనంసాక్షి):
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ని సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు,ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేయడానికి విచ్చేసిన కలెక్టర్ ని కలిశారు. ఆస్పత్రిలో ఆర్థోపెడిక్,స్కిన్ వైద్యులను నియమించాలి అలాగే ఎక్స్ రే తో పాటు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీఓ పి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల వెంకటేశ్వర్లు (జి వి) నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పాలేరు కన్వీనర్‌గా ఎదురుగట్ల చిట్టిమల్లు

ఖమ్మం, (జనంసాక్షి):
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గానికి చెందిన ఎదులాపురం మున్సిపాలిటీ వాసి, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుడు ఎదురుగట్ల చిట్టిమల్లుని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పాలేరు నియోజకవర్గ కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీ నియమించింది. రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు నాయకత్వంలో ఈ నిర్ణయం తీసుకొని అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు కొనసాగనున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ సమయంలో, ఖమ్మం దానవాయిగూడెం సబ్ జైలులో కెసిఆర్ నిర్బంధంలో ఉన్నప్పుడు జైలు వెలుపల ఉద్యమానికి అండగా నిలిచిన చిట్టిమల్లు సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తనపై నమ్మకం ఉంచిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావుకి, రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక దందా అరికట్టండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

❑ అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి



బూర్గంపహాడ్ మార్చి 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలని అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సారపాక బ్రిడ్జి కింద, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, బుడ్డగూడెం, పాత పినపాక పట్టీనగర్, ఉప్పుసాక తదితర ప్రాంతాల్లో ఇసుక అక్రమ వ్యాపారం యధేచ్ఛగా సాగుతుందని, ఈ అక్రమ వ్యాపారంతో పాటు ఇసుక మాఫియాను అరికట్టడంలో ఇటు పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు టీఎస్ఎండీసీ ఘోరంగా విఫలమైందని, దీంతో మండలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టినట్లవుతుందని మండిపడ్డారు. ప్రతిరోజూ ఆయా అనధికార ఇసుక ర్యాంపుల నుంచి వందల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక వ్యాపారం సాగుతుందని ఇంత జరుగుతున్న మండల అధికార యంత్రాంగం కనీసం కన్నెత్తి కూడా చూడటంలేదని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, ప్రశ్నించిన వారిపై ఇసుక మాఫియా దాడులకు సైతం దిగుతున్నారని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నా, ఇసుక మాఫియా ముఠాలుగా ఏర్పడి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరోపక్క నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి పనులను సైతం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఇటీవల కాలంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఊరచెరువు అభివృద్ధికై రూ. 30లక్షలు నిధులు తెస్తే ఉపయోగించుకోకుండా అసమర్థతగా వ్యవహరించారని ఆరోపణ చేశారు. మండలవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ఇసుక అక్రమార్కులపై పీడీ యాక్టు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఈ ఇసుక దందాపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేస్తానని సాక్షాత్తు ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకువెళ్లనున్నట్లు బూసిరెడ్డి పత్రికాముఖంగా తెలిపారు.

22వ వార్డులో

# కొత్త వీధి దీపాలు

భువనగిరి పట్టణం, మార్చి5 (జనంసాక్షి)
భువనగిరి పట్టణంలోని 22వ వార్డు న్యూ రాంనగర్ ప్రాంతంలో మంత మేస్త్రి ఇంటి వద్ద మరియు జెడీ షాప్ చౌరస్తా వద్ద కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన స్థానిక కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ప్రయత్నాల మేరకు వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వీధి దీపాల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌కు 22వ వార్డు ప్రజల తరఫున కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో వారి సహకారం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

